


## మధిరలో నేడు రెండు నామినేషన్లు

మధిర, నవంబర్4: మధిర అసెంబ్లీ స్థానానికి రెండు నామినేషన్లు దాఖలైనట్లు మధిర రిటర్నింగ్ అధికారి జీ.గణేశ్ శనివారం తెలిపారు. శనివారం రోజు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారన్నారు. బోనకల్లు మండలం మోటమర్రి గ్రామానికి చెందిన బలవంతపు కళ్యాణ్‌కుమార్ పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా, రాయన్నపేట గ్రామానికి చెందిన బొమ్మెర రామ్మూర్తి నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఖమ్మం క్రైం ఏసీపీ రవికుమార్ పోలీసు బందోబస్తుతో కేంద్రాల వద్ద బందోబస్తు చేపట్టారు.

## సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష

### రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు



చింతకాని : ప్రచారరథాన్ని ప్రారంభిస్తున్న కొండబాల కోటేశ్వరరావు

చింతకాని, నవంబర్ 4 : సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని, తొమ్మిదేళ్లలో పలు రాష్ట్రాలకు దిక్సూచిలా తెలంగాణ పరిపాలన కొనసాగిందని, దేశం గర్వించదగ్గ సీఎం కేసీఆర్ మాత్రమేనని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కొటేశ్వరరావు అన్నారు. లచ్చగూడెం గ్రామంలో బీఆర్ఎస్ ప్రచార రథాన్ని స్థానిక నాయకులతో కలిసి శనివారం జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, మూడోసారి మళ్లీ విజయాన్ని అందించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు ఝాన్సీ, హనుమంతరావు, ప్రసాద్, తిరుపతికిశోర్, రమేశ్, పుల్లయ్య, పూర్ణయ్య, వెంకట్రామయ్య, సైదేశ్వరరావు, కృష్ణ, శేషగిరి, నర్సయ్య, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ, నవంబర్ 4 : మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ ప్రచార రథాన్ని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, పార్టీ ఎన్నికల ఇంచార్జ్ కొండబాల కోటేశ్వరరావు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు మందరపు ఎర్ర వెంకన్న, సామినేని హరిప్రసాద్, మందరపు లక్ష్మి, పోట్ల ప్రసాద్, మీగడ శ్రీనివాస్ యాదవ్, తోట ధర్మారావు, వెంకటి, బంక మల్లయ్య, పసుపులేటి వెంకట్, కోటి అనంతరాములు, కొమ్మూరి రమేశ్, రొంపిచర్ల సత్యవాణి, స్వాతి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

### తనపై ఇద్దరు దాడి చేశారనే అవమానంతో బలవన్మరణం

ఎర్రుపాలెం, నవంబర్ 4: ఇద్దరు వ్యక్తులు తనపై దాడి చేశారనే అవమానంతో ఓ వ్యక్తి గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎర్రుపాలెం మండలంలో చోటుచేసుకున్నది. ఎస్సై సురేశ్ కథనం ప్రకారం..నరసింహాపురం గ్రామానికి చెందిన మందా శ్రీను (45) ట్రాక్టర్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 26న అదే గ్రామానికి చెందిన నాగబోయిన కాళేశ్వరరావు, కోట సురేశ్ అనే ఇద్దరు వ్యక్తులు శ్రీనుతో గొడవపడ్డారు. పైగా అతడిని విచక్షణ రహితంగా కొట్టారు. దీంతో మనస్తాపం చెందిన మందా శ్రీను.. గడ్డి మందు తాగాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అతడిని వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఎర్రుపాలెం పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం శ్రీనుపై దాడి చేసిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపించారు.

## జమలాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం, నవంబర్4 : జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే అర్చకులు స్వామివారికి పంచామృతాలతో సర్వాంగాభిషేకం నిర్వహించారు. తెల్లవారుజామున మంగళవాయిదాల నడుమ పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు పాలపొంగళ్లు తయారు చేసి స్వామివారికి నివేదించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే.జగన్మోహన్‌రావు, ఆలయ పర్యవేక్షకుడు బీ.శ్రీనివాస్, ముఖ్యఅర్చకులు విజయదేవశర్మ, సుదర్శనశాస్త్రీ, సీనియర్ అసిస్టెంట్ కే.విజయకుమారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా పర్సా రాములు నామినేషన్

వైరాటౌన్, నవంబర్ 4: వైరా అసెంబ్లీ నియోజకవర్గానికి భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యత కేంద్రం మార్క్సిస్ట్ లెనినిస్ట్(స్వతంత్ర) అభ్యర్థిగా ఏన్కూరు మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన పర్సా రాములు తన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారికి దాఖలు చేశారు. కార్యక్రమంలో నాయకులు దండా లింగయ్య, గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కల్తీ రామచంద్రం, వాకబోయిన వెంకటనరసయ్య, రేగళ్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష







మధిర :ప్రచారంలో అభ్యర్థి లింగాల కమల్‌రాజు, స్వాగతం పలుకుతున్న సిస్టర్లు, బోనకల్లు : బాధిత కుటుంబ సభ్యులకు బీమా చెక్కు అందిస్తున్న లింగాల

మధిర, నవంబర్ 4: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది.. మధిర అసెంబ్లీ స్థానంలో గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే అని మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. శనివారం మధిరలో అభ్యర్థి ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓటర్లను అభ్యర్థిస్తూ గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల సహకారంతో మధిర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తానన్నారు. పదేళ్ల పాలనలో సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు శ్రీ రామరక్షగా నిలిచాయన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం చర్చిలో ఫాస్టర్లను, సిస్టర్లను కలుసుకొని ఆయన ఓట్లు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు శీలం విద్యాలత, వెంకటరెడ్డి, బిక్కి కృష్ణప్రసాద్, కనుమూరి వెంకటేశ్వరరావు, అరిగె శ్రీనివాసరావు, యన్నంశెట్టి అప్పారావు, ధరావత్ మాధవి, మూడ్ ప్రియాంక, భోగ్యం ఇందిర, జే.వీ.రెడ్డి, కిరణ్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

బోనకల్లు, నవంబర్ 4: బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ బీమా వారి కుటుంబాలకు ధీమాగా ఉంటుందని మధిర అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు తెలిపారు. చిరునోముల గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోరుతూ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా ప్రచారంలో పాల్గొని ఓటర్లను ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం గ్రామానికి చెందిన నిమ్మతోట రామారావు కుమారుడు ప్రణయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ప్రణయ్ బీఆర్ఎస్ పార్టీ ద్వారా సభ్యత్వం ఉండడంతో ఆయన కుటుంబానికి రూ.2 లక్షలు బీమా చెక్కు అందించారు. బంధం శ్రీనివాసరావు, చేబ్రోలు మల్లికార్జునరావు, మోదుగుల నాగేశ్వరరావు, బానోత్ కొండ, రామకృష్ణ, నరసింహారావు, పిల్లె వెంకటేశ్వర్లు, రేగళ్ల వీరయ్య, తమ్మారపు బ్రహ్మయ్య, కొనకంచి నాగరాజు, వడ్డెబోయిన నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రచార రథం ప్రారంభం

బోనకల్లు, నవంబర్4: బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు ప్రచార రథాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు సాయిబాబా కల్యాణ మండపం వద్ద శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.మోదుగుల నాగేశ్వరరావు, బాణోతు కొండ, పారా ప్రసాద్, కొనకంచి నాగరాజు, బొమ్మకంటి సైదులు, కొమ్మినేని ఉపేందర్, పెనుగొండ ఏడుకొండలు, రామకృష్ణ, బ్రహ్మయ్య, బాబు, జొన్నలగడ్డ ధనమూర్తి పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, నవంబర్ 4: మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ శనివారం ఎర్రుపాలెంలో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తొలుత ఎన్నికల ప్రచార రథాన్ని మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో దేవరకొండ శిరీష, శీలం కవిత, పంబి సాంబశివరావు, మొగిలి అప్పారావు, షేక్ మస్తాన్‌వలీ, బాబుషా, గుర్రాల పుల్లారెడ్డి, ఇనుపనూరి భాస్కర్‌రావు, దేవరకొండ రవి, ప్రభాకర్, నంద్రు రవి, తుమ్మంద్ర సరోజిని, షేక్ బిస్మిల్లా, రాజా, శ్రీనివాసరావు, కలపాల ప్రవీణ్, కృష్ణ, బుడిగిపల్లి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



బోనకల్లు : ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు

చింతకాని, నవంబర్ 4 : రామకృష్ణాపురం, నాగిలిగొండ, నాగులవంచ, లచ్చగూడెం, బస్వాపురం, కొదుమూరు తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మ్యానిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు వివరిస్తూ శనివారం ప్రచారం నిర్వహించారు. మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కమల్‌రాజ్ గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచార కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల, గ్రామ శాఖ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదన్‌లాల్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం







కొణిజర్ల : సింగరాయపాలెంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం, వైరా టౌన్ : ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు, వైరా రూరల్ : సిరిపురంలో ప్రచారం

వైరాటౌన్, నవంబర్ 4: వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ వైరా రింగు రోడ్డు నుంచి పాత బస్టాండ్ సెంటర్ వరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి మదన్‌లాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ముళ్లపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జున్ రావు, పసుపులేటి మోహన్‌రావు,వనమా విశ్వేశ్వరరావు, బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, కాపా మురళీకృష్ణ, భూమాత కృష్ణమూర్తి, కోటయ్య, మాదినేని సునీత, దుర్గాప్రసాద్, బానోత్ సక్కుబాయి, తన్నీరు జ్యోతి, శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, రామారావు, బట్టా పెద్ద భద్రయ్య, బీబా, ఆదూరి ప్రేమ్‌కుమార్, నూకల వాసు, కరీములీల్లా, మోరంపూడి బాబు, దొంతెబోయిన గోపి, మోటపోతుల సురేశ్, దాసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొణిజర్ల, నవంబర్ 4: బానోత్ మదన్‌లాల్ గెలుపు కోరుతూ శనివారం మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏలూరి శ్రీనివాసరావు, అలవాల తిరుమలరావు, మంకెన నర్సింహారావు, చింతనబోయిన బాలయ్య, కంకణాల బసవయ్య, శ్రీను, దుగ్గినేని శ్రీను, అనుమోలు సత్యనారాయణ, జానీ, తెల్లబోయిన నర్సింహారావు, స్వామి, వీరబాబు, ఏసు పాల్గొన్నారు.

కారేపల్లి, నవంబర్ 4: వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం కోమట్లగూడెం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు.కార్యక్రమంలో నాయకులు వాంకుడోత్ జగన్, పెద్దబోయిన ఉమాశంకర్, రావూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరేందర్, మాలోత్ కిశోర్, బానోత్ కుమార్, జడల వసంత, భూక్యా చందూనాయక్, రవీందర్, ఆదెర రామారావు, రోశయ్య, బత్తుల శ్రీను, కర్లపూడి జయరాజు, జగటి నాగేశ్వరరావు, శుభోధన్‌రావు, కమలా నాగేశ్వరరావు, అబ్రహం, పుల్లయ్య, ఈసాల వెంకన్న, రజిని, భాను పాల్గొన్నారు.

వైరారూరల్, నవంబర్ 4: సిరిపురం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ సంక్షేమ పథకాలను వివరిస్తూ, కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



కారేపల్లి : ప్రచారం నిర్వహిస్తున్న యువకుడు